కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 21 ఫిబ్రవరి 2026

## గంగమ్మ తల్లికి ఘనంగా గ్రామ బోనాలు

**లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 20 ప్రభాత వార్త**

అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లికి శుక్రవారం మండల వ్యాప్తంగా బోనాలు సమర్పించారు. జాతర జరిగిన మరుసటి రోజు చుట్టు ప్రాంతాల ప్రజలు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు చెల్లించారు. గొల్లపల్లి, ఈడిగపల్లి, అనంతపురం హరిజనవాడ, వడ్డేపల్లి చౌటపల్లి, రాచపల్లి గ్రామాలు అమ్మవారికి ప్రత్యేక బోనాలు సమర్పించారు. ఈవో శ్రీనివాసులు, ఆలయ చైర్మెన్ వెంకటేశ్వర్లు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు ఆదిమూలం వంశీయులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.



## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**నిమిషం ఆలస్యం అయినా నో ఎంట్రీ**

**జిల్లాలో పరీక్ష రాయనున్న 28,550 మంది విద్యార్థులు**



**మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.**

ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు డిఐఈఓ రవి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 28,550 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారన్నారు. వీరిలో 14,607 మంది పది సంవత్సరం విద్యార్థులు కాగా, 13,943 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకాన్నారన్నారు. వీరికోసం జిల్లావ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 700 మంది ఇన్విజిలేటర్లు, 127 మంది ఛీఫ్ సూపరింటెండెంట్ లు, డీఓ, కస్టోడియన్లను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే చేరుకోవాలని, 9 గంటలకు పరీక్ష ప్రారంభమోతుందన్నారు. నిమిషం ఆలస్యమైన ఎగ్జామ్ సెంటర్ లోకి అనుమతించడం జరగదని తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లకు దుకాణాలకు అనుమతి లేదన్నారు. పరీక్షలు సజావుగా సాగేలా షాపు నిర్వాహకులు అధికారులకు సహకరించి పరీక్షా సమయంలో షాపులను మూసివేయాలని సూచించారు. ప్రైవేటు కళాశాలలో ఎవరైనా హాల్ టికెట్ల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫీజు బకాయిలు లేదా కాలేజీలో ఏవైనా ఇబ్బందులు ఉన్న విద్యార్థులు నేరుగా నెట్ సెంటర్ నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావచ్చని తెలియజేశారు.

**పోలీస్ స్టేషన్ చేరుకున్న ప్రశ్న పత్రాలు**

మదనపల్లె పట్టణంలో సోమవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రశ్నా పత్రాలు శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్నాయి. సెట్ 1 పత్రాలు గురువారం చేరుకోగా, సెట్ 2, 3 ప్రశ్నాపత్రాలు శుక్రవారం చేరుకున్నాయి. వీటిని కస్టోడియన్లు సేగు రెడ్డెప్ప రెడ్డి, వెంకటరమణ పోలీస్ కస్టడీలో భద్రపరిచారు. పరీక్ష సమయానికి వీటిని పోలీస్ బందోబస్తు నడుమ ఆయా సెంటర్లకు తరలించనున్నారు.

**వత్తలూరు రోడ్డులో మరలా**

# ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు

**ఇల్లు నిర్మించి అమ్మకాలు**

**విచారణకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు**

**క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశం**

**సంతకాలు ఫోర్జరీ చేశారని మన్నూరు సిఐకి తాసిల్దార్ ఫిర్యాదు**

**రాజంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

రాజంపేట మండలం కూచివారిపల్లె గ్రామ పొలంలో మరలా ప్రభుత్వ భూములు ఆక్రమణ ,ఇల్లు కట్టడం అమ్మకాలు చేయడంతో కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి విచారణకు ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అమ్మడంపై సీరియస్‌గా పరిగణించారు. ఎలా రిజిస్ట్రేషన్ చేశారని, ఎలా అమ్మకాలు జరిగాయి, దీనికి సంబంధించి సమగ్ర విచారణకు ఆదేశించారు. అంతేకాకుండా భూముల దొంగలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు మన్నూరు సిఐకి ఫిర్యాదు చేశారు. తమ సంతకాలు ఫోర్జరీ చేసి తప్పుడు పత్రాలు సృష్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే..మండలంలోని కూచివారిపల్లె గ్రామ సర్వేనెంబర్ 1524లో 4.90 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని గత ఐదేళ్లుగా వైసిపి నేతలు ఇష్టం వచ్చినట్లుగా సొంత ఆస్తిలాగా భావించి అమ్మకాలు చేపట్టారు. మూడు సెంట్లు, ఐదు సెంట్లు చొప్పున అమ్మకాలు సాగించారు. అంతటితో ఆగకుండా తప్పుడు సర్వే నెంబర్లు వేసి అమాయకులకు రిజిస్టర్ కూడా చేయించారు. రిజిస్టర్ కూడా కావడంతో జనం నమ్మి వైసిపి నేతల దగ్గర ప్రభుత్వ భూమిని కొన్నారు. ఈ అవినీతి ,అక్రమ వ్యవహారాన్ని ఖి వార్త ఖి 2025 ఫిబ్రవరిలో వెలుగులోకి తీసుకొచ్చింది. వైసీపీ నేతలు సర్వేనెంబర్ 1584లో ప్రభుత్వ భూమి ఉండగా సర్వేనెంబర్ 1077/3లో తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి 2020, 2021, 2022 ,2023, 2024 సంవత్సరాల్లో 34 మందికి ప్రభుత్వ భూమిని అమ్మివేశారు. తప్పులు పత్రాలతోనే రాజంపేట సబ్ రిజిస్టర్ ఆఫీ స్లో 2020లో 2075, 2076, 2077, 2539, 2540, 2072, 2073, 3536, 3537, 3538, 3539, 3540, 3541, 3533, 3617 డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేశారు. 2022లో 2649, 195,652 ,3834 డాక్యుమెంట్ నెంబర్లు రిజిస్ట్రేషన్ జరిగాయి.2023లో 1411, 1412, 1413 డాక్యుమెంట్ నెంబర్లు రిజిస్ట్రేషన్ జరిగాయి. దీనిపై నాడు అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విచారణకు ఆదేశించారు అప్పటి రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి దగ్గరుండి అక్రమ నిర్మాణం కూల్చి వేయాలని తాసిల్దార్ పీర్ మున్ని నీ ఆదేశించారు. నాలుగైదు అక్రమ విమానాలు మాత్రమే కూల్చి వేశారు. అయితే అక్రమ రిజిస్ట్రేషన్లు మాత్రం నేటికీ రద్దు చేయలేదు. మరలా అక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రధాన రహదారిలోనే ఇల్లు కట్టి అమ్మడం ప్రారంభించారు. దీంతో స్థానిక తెలుగుదేశం నేతలు స్వయంగా జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఈ శని సీరియస్ గా పరిగణించి రాజంపేట సబ్ కలెక్టర్ భావన, తాసిల్దార్ పీర్ మున్నితో మాట్లాడారు. తప్పుడు ధ్రువపత్రాలు ఎవరి పేరుతో ఉన్నాయో సంబంధిత తాసిల్దార్, విఆర్వో, పంచాయతీ కార్యదర్శులను పిలిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అప్పటి తాసిల్దార్ ఎం.సుబ్రహ్మణ్యం రెడ్డి మన్నూరు సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయనతోపాటు కిందిస్థాయి సిబ్బంది కూడా తమ సంతకాలు ఫోర్జరీ చేసి పత్రాలు సృష్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై మన్నూరు సిఐ లింగప్పను వార్త వివరణ కోరగా రెవెన్యూ అధికారులు తమ సంతకాలు ఫోర్జరీ చేస్తారని ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమేనని తెలిపారు. అయితే ఇంకా పూర్తి సమాచారం కావాలనీ కోరామన్నారు. తాము కోరిన సమాచారం ఇంకా ఇవ్వలేదన్నారు. అందుకే ఇంకా కేసు నమోదు చేయలేదని సిఐ తెలిపారు.



2025లో వత్తలూరు రోడ్లో ప్రభుత్వ భూమిలో కూల్చిన ఆక్రమణలు

## వైభవంగా ఊరేగుతున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి



**రాయచోటి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మాండవ్య నది ఒ డ్డున వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం ఫిబ్రవరి 13నుంచి 23వ తేది వరకు కనుల విందువుగా వైభవతి వైభవంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఈరోజు భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు, ఉత్సవమూర్తులను మాడవీధులలో ఊరేగింపుగా తీసుకెళ్తూ భక్తులు భారీ ఎత్తున బాణసంచా పేల్చుతూ, తమిళనాడు కర్ణాటక భజనలు, వేషధారణ మొదలవు కార్యక్రమాలతో రాయచోటి పట్టణం అంతా దద్దరిల్లి పోయింది. మరియు ప్రధాన అర్చకులచే విశేష కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా అగ్నిగుండ ప్రవేశం జరిగింది. స్వామివారికి అభిషేకాలు, పూజలు జరిపి ఉత్సవ వాహన సేవలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలోభాగంగా ఈరోజు ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు విచ్చేసిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీసీ సజ్జనార్ దంపతులు మరియు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డ్రా.లక్ష్మి ప్రసాద్ రెడ్డిలకు ఆలయ రోహితులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆల య కమిటీ చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్, ఆలయ ఈవో డివి రమణారెడ్డి, మరియు మూడు రాష్ట్రాల నలుమూలల నుంచి వచ్చిన లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# పరిహారం చిచ్చు.. రాజకీయ కక్షల దాడి

**బావి పరిహారం వివాదం రక్తపాతం... సంగటి గంగాధర్‌పై దాడి.. కేసు నమోదు**

**పులివెందుల, ఫిబ్రవరి 20 , ప్రభాతవార్త :**

పరిహారం చిచ్చు రాజకీయ కక్షల దాడికి దారి తీసింది, ఫోర్‌వే లైన్ రోడ్డుకు సంబంధించి పరిహారం విషయంలో బావి కి వచ్చే పరిహారం వివాదం అయి రక్తపాతానికి దారి తీసిన సంఘటనలో టీడీపీ కార్యకర్త సంగటి గంగాధర్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే పులివెందుల మండలం లోని ఆర్. తుమ్మలపల్లె గ్రామంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. ఫోర్ వే లైన్ రోడ్డుకు సంబంధించిన పరిహారం వివాదం నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ విశ్వనాథ్ రెడ్డి అనుచరుడు సంగటి గంగాధర్ రెడ్డిపై వైకాపా కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సంగటి గంగాధర్ రెడ్డికి తలకు గాయాలయ్యాయి. గ్రామంలో ఫోర్‌వే రోడ్డువిస్తరణ పనుల కారణంగా కొన్ని గృహాలు, భూములు రోడ్డుకు వెళ్లిన విషయం తెలిసిందే. రోడ్డుకు వచ్చే పరిహారంలో తమ బావికి పరిహారం అందలేదని సంగటి గంగాధర్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తాసిల్దార్ నజీర్ అహమ్మద్ పోలీసులతో కలిసి గ్రామానికి చేరుకుని పరిహారం రాని వారితో చర్చలు జరిపారు.అదే సమయంలో బావి తమ పేరులో ఉందని వైకాపా వర్గీయులు, తుమ్మల పెద్ద గంగాధర్ రెడ్డి తాసిల్దార్‌కు తెలియజేశారు. దీంతో సంగటి గంగాధర్ రెడ్డి, పెద్ద గంగాధర్ రెడ్డిల మధ్య అధికారుల సమక్షంలో తోపులాట జరిగింది. దీనిపై తాసిల్దార్ స్పందిస్తూ, పత్రాల్లో ఎవరి పేరు ఉంటే వారికి పరిహారం అందజేస్తామని, సంబంధిత ధృవపత్రాలు తీసుకురా వాలని సూచించారు. అయితే ఈ ఘటనను మనసులో పెట్టుకుని తుమ్మల గంగాధర్ రెడ్డి, తుమ్మల పెద్ద గంగాధర్ రెడ్డి, చిన్న గంగాధర్ రెడ్డి తదితరులు కలిసి సంగటి గంగాధర్ రెడ్డిపై మారణా యుధాలు, రాళ్లతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు, మండల ఎంపీటీసీ విశ్వనాథ్ రెడ్డి పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన గంగాధర్ రెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగాధర్ రెడ్డిని హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా పరామర్శించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


గాయాలు అయిన సంగటి గంగాధర్ రెడ్డి

**రాజకీయ కక్ష్యతోనే దాడి.. ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి**



తమ అనుచరుడు సంఘటి గంగాధర్ రెడ్డిపై వైకాపా నాయకులు ఉద్దేశపూర్వకంగానే దాడికి పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి ఆరోపించారు. గ్రామంలో ఉన్న బావి విషయంలో ఎలాంటి సంబంధం వైకాపా వర్గీయులకు లేదని విశ్వనాథరెడ్డి స్పష్టం చేశారు. బావికి సంబంధించిన పత్రాలు ఉన్నట్లయితే వాటిని తీసుకురావాలని తాము ముందుగానే తెలియజేశా మని చెప్పారు. అయితే కావాలనే కవ్వింపు చర్యలకు దిగిన వైకాపా కార్యకర్తలు తమ అనుచరుడు సంఘటి గంగాధర్ రెడ్డిపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దాడి ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వనాథరెడ్డి పోలీసులను కోరారు.

## ఇంటి దొంగతనం కుట్రను భగ్నం చేసిన కడప టుటౌన్ పోలీసులు

**- 4 కత్తులు, 2 బుర్కాలు, చేతి గ్లౌజులు, బ్యాగులు, కారం పొడి స్వాధీనం - నలుగురు వ్యక్తులు అరెస్ట్**

**కడప క్రైం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

ఇంటి దొంగతనం కుట్రను 2వ పట్టణ పోలీసులు శుక్రవారం భగ్నం చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కడప టుటౌన్ పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు ఈ నెల 19వ తేదీ రాత్రి నగరంలోని బెల్లంమండి వీధి, ఆయేషా వీధిలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఆధ్వర్యంలో కడప టుటౌన్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా జీపు సైరన్ విని షాకీర్ అలీ, సుభాన్ అలీ, యూసఫ్ అలీ, సులేమాన్‌లు ఇంటి దొంగతనం చేసేందుకు కుట్ర చేస్తుండగా పోలీస్ సైరన్ విని పారిపోతుండడంతో పోలీసులు వారిని పట్టుకొని విచారించడంతో దొంగతనం నేరం బయట పడడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 4 పదునైనా కత్తులు, 2 నల్లని బుర్కాలు, 2 జతల నల్లని చేతి గ్లౌజులు, 2 లేడీస్ బ్యాగులు, 2 జతల లేడీస్ చెప్పులు, అర కిలో కారం పొడి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నలుగురు ముద్దాయిల్లో ఇద్దరు షాకీర్ అలీ, సుభాన్ అలీలు అయేషా వీధిలోని జమీల్ అహ్మద్ ఐకాన్ స్టైల్ హెయిర్ కటింగ్ సెలూన్‌లో కటింగ్ మాస్టార్లుగా పని చేస్తుండేవారు. వారు జమీల్ అహ్మద్ ఇంట్లో ఎలాగైనా బంగారు, నగదు చోరీ చేయాలని కుట్ర పన్నారు. ఈ నేపథ్యంలో తమ స్నేహితులతో కలిసి ఈ చోరీ యత్నం చేసి పట్టుబడ్డారని పేర్కొన్నారు. ఈ నేర నియంత్రణలో ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాదరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ బి.రామకృష్ణ, మహ్మద్ రఫీ, ఏఎస్సై వెంకటేశ్వర్లు, సుధాకర్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీహర, శివయ్య, పోలీసులు రామకృష్ణ, తులసీ రామయ్య, చంద్రశేఖర్, చాంద్‌బాషా పాల్గొన్నారు.



**అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్,**

## గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలి

**కడప క్రైం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

అసాంఘిక కార్యకలాపాలైన గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని దాడులు ఉధృతం చేయాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ హాలులో జమ్మలమడుగు, పులివెందులు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో వేరు వేరుగా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్లు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల మహిళలు, బాలికలకు కలిగే వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. జీఎంఎస్‌కేల భాగస్వామ్యంతో గ్రామాలలో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే గస్తీని పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రంకన్ డ్రైవ్, అధిక వేగంతో వెళ్లే వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసి నిబంధనలు, ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లపై నిఘా ఉంచాలన్నారు. భూ వివాదాలు,ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులు, లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. చోరీలు జరగకుండా గస్తీ పెంచాలని చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు. శక్తి టీంల దే బీట్స్ పర్యవేక్షిస్తూ రద్దీ ప్రాంతాల్లో తప్పనిసరిగా పోలీసు సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి పీఎస్‌లో మహిళా రిసెప్షనిస్టుల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాల మేరకు కేసుల విచారణ చేయాలన్నారు. ఏపీ పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జీలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్లు తదితర జనసమ్మర్ధమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకొని వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ నేర సమీక్షా సమావేశాల్లో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు, జమ్మలమడుగు డీఎస్పీ కె.వెంకటేశ్వరరావు, పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్, జమ్మలమడుగు, పులివెందుల సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



**మల్లెం కొండేశ్వర స్వామి ఆలయంలో గత ఏడాదికన్నా**

## ఈ ఏడాది రికార్డు స్థాయి ఆదాయం

**గోపవరం. ఫిబ్రవరి. 20 ప్రభాతవార్త.**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గోపవరం మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ శ్రీ శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి బద్వేలు మాజీ శాసన సభ్యురాలు కే విజయమ్మ గారి మార్గదర్శకత్వంలో నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి. ఏపీ డైరెక్టర్ వడ్డి బోయిన ప్రసాద్ రెడ్డి. ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగినట్లు దేవస్థానం చైర్మన్ మల్లెం కొండయ్య. ఈవో రామలింగారెడ్డి. పేర్కొన్నారు ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా గత ఏడాది కన్నా ఈ ఏడాది ఆలయానికి మొత్తం 5,27,071రూపాయి అధికంగా వచ్చిందని వారు తెలిపారు గత ఏడాది 16 లక్షల 99702 రూపాయలు రాగా ఈ ఏడాది 22 లక్షల 26,773 రూపాయలు వచ్చింది అంటే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 5,27,071 అధికంగా వచ్చిందని వారు తెలిపారు ఈ సందర్భంగా ఉత్సవాలు సక్రమంగా జరిగేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్ రూరల్ సిఐ కృష్ణయ్య గోపవరం తహసిల్దారు జీవన్ చంద్రశేఖర్ ఎఫ్ ఆర్ ఓ నయీమ్ అలీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మెడికల్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.


శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి వారి దేవస్థానం, గోపవరం(మం॥) కడప జి



## సౌకర్యాలు కల్పించండి.

**మైదుకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

మైదుకూరు మడలంలోని ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేవని ఎస్ టి యు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్స్ గా మార్చారని, కానీ వాటికి అవసరమైన సౌకర్యాలు కల్పించలేదని వాటిలో ఓనిపెంట,శెట్టివారిపల్లె మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో కిచెన్‌షెడ్, బాలబాలికలకు విడి విడిగా టాయిలెట్స్ లేవని అదేవిధంగా తువ్వపల్లి క్రాస్ రోడ్ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తి చేసిన కిచెన్ షెడ్ బాలబాలికలకు టాయిలెట్స్ నిర్మాణం చేయలేదన్నారు. మండలంలోని చాలా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి తెలిపారు. కావున జిల్లా మరియు మండల విద్యాశాఖాధికారులు వీటిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేశారు. తద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.



## పులివెందులలో అక్రమ జూదంపై పోలీసుల దాడి

**6 మంది అరెస్ట్ - రూ.40,150 నగదు, 52 కార్డులు స్వాధీనం**

**పులివెందుల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

పులివెందుల పట్టణంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. కడప జిల్లా ఎస్పీ ఎస్ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పులివెందుల డిఎస్పి మురళి ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం, పులివెందుల టౌన్ నగరిగుట్ట ప్రాంతంలోని ఓ ప్రైవేట్ లాడ్జి సమీపంలో, ఎస్సీ హాస్టల్ వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో కొంతమంది వ్యక్తులు "మంగతాయ్" అనే ఆటను డబ్బులు పందెంగా పెట్టి ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది.ఈ సమాచారం ఆధారంగా డి. హాజివల్లి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పులివెందుల ట్రాఫిక్ యుజి పి.ఎస్ ఇన్‌చార్జ్ మరియు సిబ్బంది సాయంత్రం 4.30 గంటల సమయంలో అక్కడికి చేరుకుని ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సమయంలో నిందితులు డబ్బులు పందెంగా పెట్టి జూదం ఆడుతూ పట్టుబడ్డారు.పోలీసులు వారి వద్ద నుంచి రూ.40,150 నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5.15 గంటలకు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ఆమూరు వెంకట శివా రెడ్డి,వెట్టి అశోక్,పగడాల సాయి కుమార్ షేక్ సందాని,ఆమూరు రమేష్ రెడ్డి,పప్పూరి సాయి మునీశ్వరరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పులివెందుల పట్టణంలో అక్రమ జూద కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## శనగ రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**రాజుపాళెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంటను కొనుగోలు చేయు సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వ మద్దతు ధరకు శనగలను కొనాలని జాయింట్ కలెక్టర్ నిధిమీనా సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించి రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ అధికారులు, సహాయ అధికారులు పంట కొనుగోలు రిజిస్ట్రేషన్లు చేయు ప్రక్రియను ఆమె పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరకు పండించిన పంటను రైతులు అమ్ముకొనుటకు మంచి అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో నమోదు ప్రక్రియ నుండి మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాల లో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ మద్దతు ధర శనగలు క్వింటాళ్ల ధర రూ.5875/లు ప్రకారం ప్రభుత్వ మార్కెట్ 2వ పేజీలో

## వైకాపా హయాంలోనే గంజాయి అమ్మకాలు

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :
గత వైకాపా ప్రభుత్వ హయాంలోనే గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్మకాలు జరిగాయని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం బెంగుళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ తప్పిదాల వల్లే రాష్ట్రంలో గంజాయితో పాటు అవినీతి చోటు చేసుకొందన్నారు. మదనపల్లె పట్టణంలో ఎటుచూసినా గుంతలరోడ్లు కూడా వారి హయాంలోనే చోటు చేసుకొన్నాయన్నారు. అభివృద్ధిని వైకాపా పూర్తిగా విస్మరించిందన్నారు. పట్టణాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ నియంత్రణకు కూడా ప్రత్యేక చర్యలుచేపట్టడం జరుగుతుందన్నారు. హెరిటేజ్ సంస్థ దేశంలోనే అభివృద్ధి చెందిన సంస్థ అని ప్రభుత్వ నిధులు, ప్రభుత్వం నుంచి టెండర్ల ద్వారా నిధులు వాడుకోవాల్సిన అవసరం లేదన్నారు. వైకాపా నాయకులు హెరిటేజ్ సంస్థను విమర్శించేటప్పుడు తెలుసుకొని మాట్లాడాలన్నారు. పట్టణ దాహర్తి తీర్చేందుకు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు పనులు త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, పట్టణ అధ్యక్షులు నాదేళ్ళ అరుణ్‌తేజ్, నాయకులు పాల్గొన్నారు.

## సంచలనం సృష్టించిన చిన్నారిపై లైంగిక దాడి



విచారణ నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

పీలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:
పీలేరు మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకున్న ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడి అత్యాచారయత్నం కలకలం సృష్టించింది. అంతకుముందు రెండు రోజుల కిందట మదనపల్లిలో చోటుచేసుకున్న ఏడేళ్ల చిన్నారి అత్యాచారం హత్య కేసు మరవకముందే పీలేరులో ఈ సంఘటన చూసుకో చోటు చేసుకోవడం తీవ్ర చర్చినియాసం అయింది. పీలేరు మండలం మదనపల్లె మార్గంలోని ఓ కాలనీలో మేస్త్రీ పనులు చేసుకుంటున్న వారి కుమార్తె (5))ఇంటి పరిసరాలు ఆడుకుంటుండగా మేస్త్రి వెంట కూలీ పనులకు వచ్చిన పదహారేళ్ల మైనర్ బాలుడు మాయమాటలు చెప్పి ఈ బాలికను నిర్మాణంలో ఉన్న ఒక ఇంటిలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఈ బాలికపై అనుచితంగా ప్రవర్తిస్తూ ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని బాలిక తల్లికి చెప్పడంతో ఆమె వచ్చి గట్టిగా కేకలు వేసింది . స్థానికులు మైనర్ బాలుడిని పట్టుకుని చితకబాదారు. అటు నుంచి తప్పించుకుని పరారయ్యాడు. సమాచారం అందుకున్న పీలేరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు . ఇదే విషయమై శుక్రవారం సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి బాలికను విచారించి వివరాలు నమోదు చేశారు. ఈ మేరకు నిందితుడిపై ఫోక్సో, అత్యాచారయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వివరించారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకోవడానికి మూడు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని సిఐ వివరించారు.

## కాంట్రాక్టర్ బిల్లుల ఫిర్యాదు మేరకు విచారణ

మైదుకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:



మండలంలోని విశ్వనాథపురం పంచాయతి లోని జంగంపల్లి నానుబాల. వెంకటసుబ్బయ్యకు గత ప్రభుత్వంలో గంగవరం అంగన్వాడి సెంటర్, సిసి రోడ్డు, త్రాగునీటి బోరు, మోటారు తదితర పనులు చేయడంతో పనులకు సంబంధించిన బిల్లులు పంచాయతీ సెక్రెటరీలు ఇతరులు మోసం చేసి బిల్లులు ఆయనకు ఇవ్వకుండా దాదాపు 25 లక్షల రూపాయలతో పనులు చేపట్టి కొంత వరకు బిల్లులు ఇవ్వడం మిగతా బిల్లులు ఇవ్వకపోవడంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌వెల్‌లో ఫిర్యాదు మేరకు గతంలో కొంతమంది విచారణ చేపట్టిన ఆయనకు సరైన న్యాయం జరగకపోగా ఈరోజు శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగు డిఎల్‌పిఓ షేక్ నూర్జహాన్ విచారణకు విశ్వనాథపురం సచివాలయానికి రావడం జరిగింది. అనంతరం కార్యాలయంలో గతంలో పని చేసిన పంచాయతీ సెక్రెటరీలతో ఫిర్యాదుని సమక్షంలో విచారణ చేశారు. అనంతరం గంగవరం గ్రామంలో నిలిచిపోయిన అంగన్వాడి సెంటర్ భవనాన్ని పరిశీలించారు. ఆ గ్రామంలో పలువురిని విచారించి వారి నుండి సంతకాల సేకరించడం జరిగింది. గ్రామంలోని కొందరు అధికారుల ముందర పనులు మాత్రం నానుబాల వెంకటసుబ్బయ్య చేశాడని అనంతరం నిలిచిపోయిన తర్వాత మేము అడగగా నాకు బిల్లులు రాలేదని అందువల్ల భవనాన్ని నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఫిర్యాదు దారుడు నానుబాల వెంకటసుబ్బయ్య అధికారులతో మాట్లాడుతూ పంచాయతి గ్రామాలలో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సొంత డబ్బులతో పనులు చేసి చాలా నష్టపోయానని నాకు ఆరోగ్యం కూడా సరిగ్గా లేదని న్యాయం చేయాలని అధికారిని మొరపెట్టుకున్నారు. అంతేకాకుండా నాకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి బిల్లులు ఇవ్వకుండా మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథపురం సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీలు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

బ్రహ్మంగారి మఠం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బద్వేలు రోడ్‌లో నివాసం ఉంటున్న నాగలూరు వెంకటేశ్ కు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు గురువారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా గుడిసె కుమంటలు చెలరేగడంతో నా భార్య 5 పిల్లలు బయటపడ్డాను అని పేర్కొన్నారు. అగ్నిప్రమాద సమయంలో ఇంట్లో బీరువాలో ఉన్న విలువైన వస్తువులు మరియు ఆటో కంతు కోసం దాచుకున్న 20వేల రూపాయలు మరియు ఫ్రిడ్జ్, కూలర్, వంట సామాగ్రి మొత్తం కూడా అగ్నికి ఆహుతి అయ్యాయని వెంకటేష్ అన్నారు. విషయం తెలుసుకున్న కొందరు దాతలు ముందుకు వచ్చి 11000 వేలు నగదు,2 బియ్యం టిక్కిలను అందించారు. వారికి నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సేవ సంస్థ, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం చేసి ఆదుకోవాలన్నారు.

## వాహదారులు నిబంధనలు పాటించాలి

సిద్దవటం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త
వాహదారులు నిబంధనలు పాటించాలని సిద్దవటం ఎస్సై హారిక హెచ్చరించారు. సిద్దవటం శివారులోని కమ్మపాలెం సమీపంలో ఉన్న అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం ఎస్సై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారునికి లైసెన్స్ తప్పనిసరి అని సంబందిత వాహనానికి ఆర్సీ తప్పకుండా ఉండాలన్నారు. కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని లేకుంటే జరిమానా తప్పదన్నారు. అనంతరం హెల్మెట్, రికార్డులు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# నేడు వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :
బద్వేల్ మున్సిపాలిటీ పరిధి 34 వ వార్డులో రాజు గారి వీధిలో వెలిసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం 13,వ వార్షికోత్సవ వేడుకలను శనివారం వేద పండితులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తాదులందరూ విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు పూనిపర్తి పెంచల సుబ్బరాజు, మరియు అనిల్ కుమార్ రాజు పలువురు దేవాలయం కమిటీ సభ్యులు పలువురు భక్తులకు ఆహ్వానం పలికారు, శనివారం ఉదయం తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకం, సింధూరం అర్చన, ఆకు పూజ తో పాటు వివిధ రకాల ప్రత్యేక చండీ హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు,అనంతరం 12 గంటలకు అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలక్కించేందుకు విచ్చేయుచున్న భక్తులందరికీ కూడా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, కావున భక్తాదులందరూ విరి విరిగా పాల్గొని స్వామివారి వార్షిక ఉత్సవాలలో జయప్రదం చేయాలని పలువురు కమిటీ సభ్యులు తెలిపారు

### భక్తులు పాల్గొని జయప్రదం చేయాలి



రాజు గారి వీధిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శనివారం మధ్యాహ్నం వైభవంగా నిర్వహించబో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తాదులందరూ విరివిరిగా పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి జయప్రదం చేయగలరు.

ఆలయ నిర్వాహకులు పూనిపర్తి పెంచల సుబ్బరాజ బద్వేలు

## చిన్నప్పటి నుంచే సేవాగుణం అలవర్చుకోవాలి

వేంపల్లె :ఫిబ్రవరి 20(ప్రభాత వార్త)
చిన్నప్పటి నుంచే ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఎంపిపి పాఠశాల హెచ్ఎం మస్తాన్ వలి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్ హజరై పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారిణి డా.మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ సమాజాన్ని మెరుగు పర్చడమే కాకుండా, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని సేవాభావం కలిగి ఉండాలి అని కోరారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి, తేజ, లక్ష్మీనరసింహ, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.



## పరిశుభ్రమైన గ్రామాలుగా చేయడమే లక్ష్యం

రాయచోటి ఫిబ్రవరి20 ప్రభాతవార్త
పరిశుభ్రమైన గ్రామాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాయచోటి మండల ఎంపీడీవో బి పరిపూర్ణ అరుంధతి పత్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము స్వచ్ఛ రథం వెహికల్ ప్రారంభోత్సవం ప్రజల సహకారంతో పరిశుభ్రమైన గ్రామంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేసే దానికి రాయచోటి మండలం కాటిమా యకుంట గ్రామపంచాయతీ నందు 21 తేదీ ఉదయం 10 గంటలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతులు మీదుగా స్వచ్ఛ రథం వెహికల్ ప్రారంభోత్సవం జరుగును. మన మండల పరిధిలో స్వచ్ఛతను ప్రోత్సహించుట మరియు చెత్తను శాస్త్రీయంగా నిర్వహించుట అనే లక్ష్యంతో స్వచ్ఛ రథం వెహికల్ ప్రారంభోత్సవం ఘనంగా జరుగును.

## పలు సమస్యలపై ఎంపీ మిథున్ రెడ్డికి వినతి

పీలేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుపతి మదనపల్లె నాలుగు వరుసల జాతీయ రహదారిలో పలు గ్రామాల వద్ద, ఫ్లైఓవర్ల వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాసేజీలు కల్పించాలని కలికిరికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం తిరుపతిలో ఎంపీని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా కలికిరి రాయచోటి మార్గంలో ఫ్లైఓవర్ వద్ద కలికిరిలోకి ఎంట్రీ లేక పోవడంతో స్థానికి ప్రజలు. వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యతో పలు ఆర్టీసీ సర్వీసులు కలికిరి బస్టాండ్ కు రాకుండా వెలుతున్నాయని చెప్పారు. కేంద్ర మంత్రులతో సంప్రదించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వేంపల్లె బావాజి, వైఎస్సార్సీపీ నాయకులు శివయోగి జగన్నాథకుమార్, నజీరా బాషా. సయ్యద్ భాషా, షౌకత్ అలి, మద్దిరాళ్ల మల్లికార్జున పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

### అడిషనల్ డి ఎం హెచ్ఓ రాధిక



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:
క్షయ వ్యాధికి చికిత్స వుంది నయమవుతుంది, కానీ నిర్లక్ష్యమే వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమని అన్నమయ్య జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారులు డా:యల్.రాధిక తెలిపారు. టి బి వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా పీలేరు పట్టణములో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులకు టిబి వ్యాధి నిర్మూలనకు విద్యార్థుల భాగస్వామ్య ఆవశ్యకతను గూర్చి వివరించారు. అనాదిగా బాధలకు, మరణాలకు కారణమయ్యే మైకోబ్యాక్టీరియం టుబర్ కూలోసిస్ కారక , టిబి వ్యాధి యొక్క లక్షణాలు, నివారణ చర్యలు ప్రజలకు తెలియాలని ఆదిశగా అవగాహన అవసరమని, డా:రాధిక తెలిపారు. డాక్టర్ చంద్రశేఖర్ యంఓటిసి (పీలేరు) మాట్లాడుతూ క్షయ ముక్త భారత్ లో భాగంగా క్షేత్రస్థాయిలో వివిద స్థాయి ఆరోగ్య సిబ్బంది అందరూ సూక్ష్మ ప్రాణాళిక ననుసరించి సర్వేలో తేమడ పరీక్షల సంఖ్య చేపట్టి వ్యాధి అంతానికి అంకితభావంతో పనిచేయాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు.తర్వాత డా:రాధిక పీలేరు ప్రాంతీయా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డా: చంద్రశేఖర్ ని కలిసి టిబి వ్యాధి విస్తృతి గూర్చి చర్చించి, టిబి యూనిట్ రికార్డ్ రిపోర్ట్ పరిశీలించారు. కార్యక్రమంలో పీలేరు టి బి యూనిట్ వైద్య సిబ్బంది మోహన్,పవన్ ,ధనలక్ష్మి మరియు పిహెచ్‌సి తలుపుల వైద్యసిబ్బంది విజయకుమారి, అయేషా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతిలో వ్యక్తి మృతి

రామసముద్రం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త
రామసముద్రం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఓ వ్యక్తి శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కాలనీకి చెందిన జావిద్ (36) తన ఇంటి ఆవరణలోని నేరేడు చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో విచారణ జరిపి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు.ఇతనికి ముగ్గురు పిల్లలు కాగా భార్య గత కొన్ని ఏళ్లుగా ఇతనిని వదిలి వెళ్లినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు పోస్టుమార్టం నివేదికలో వెల్లడికానున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## భూకబ్జాలు అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
బద్వేల్ నియోజకవర్గంలో రోజురోజుకు భూకబ్జాలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారని జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ ఆరోపించారు. శుక్రవారం బద్వేల్ భగత్ సింగ్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో మరియు అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని, గతంలో కబ్జాకు గురైన వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీలు అమలుకాలేదని ఆయన విమర్శించారు. భూకబ్జాలపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. భూకబ్జాలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్న అధికారులు, కబ్జాదారులపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.




## ఒంటిమిట్ట శ్రీ వాసవి నిత్యాన్న సత్రం నుంచి బద్వేలు ఆర్యవైశ్యులకు పిలుపు

### వాహనాన్ని జెండా ఊపి ప్రారంబించిన మాజీ అధ్యక్షులు కేవి.సుబ్బారావు





బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :
కడప జిల్లా ఒంటిమిట్టలో పలువురు దాతల సహాయ సహకారాలతో నిర్మాణం చేపట్టిన శ్రీ వాసవి కోదండరామస్వామి ఆర్యవైశ్య నిత్యాన్నసత్రం ప్రారంభానికి శుక్రవారం బద్వేలు నుంచి ప్రత్యేక వాహనంలో బయలు దేరి సుమారు 30 కుటుంబాలు ఒంటిమిట్టకు చేరుకోవడం జరిగింది. ముందుగా ఈ వాహనాన్ని ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సివినాగేశ్వరరావు, సగళా రాధక్రిష్ణమూర్తిలు, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు బచ్చు సుబ్రమణ్యంలు ప్రారంభించారు. ఒంటిమిట్టలో సుమారు 4 కోట్ల వ్యయంతో ప్రారంభమైన నిత్య అన్నదాన సత్రం మరియు కళ్యాణ మండపానికి సహకరించిన బద్వేలు ప్రాంతానికి చెందిన పలువురికి వాసవి అన్నసత్రం అధ్యక్షులు బచ్చు రాజ, సెక్రటరీ సుంకు సిద్దయ్య, రామచంద్రయ్య, సుంకు చిన్న సిద్దయ్య, బింగు సుధాకర్, కొప్పరపు గురు ప్రసాద్, ముచ్చర్ల శేషయ్య, సుంకు సిద్దయ్యతో పాటు పలువురిని శాలువాతో సత్కరించి వాసవిమాత మెమెంటోను అందించి అనంతరం అన్నసత్రం కళ్యాణమండపానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సగళా సుబ్రమణ్యం, చాటకొండు సుబ్బారావు, సూరే వెంకటసుబ్బయ్య, సంజీవరాయుడు, చీదెళ్ల వెంకటసుబ్బయ్య, సగళా వెంకటసుబ్బరాయుడు, బచ్చు పార్వతమ్మ,పత్తి రమాదేవి , సుంకు సుబ్బారావు, పేరూరు ఫణీంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంకీ బాత్ కార్యక్రమం ప్రతి పౌరుని ఆలోచన

పీలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:
భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించదలచిన మనసులో మాట అనే కార్యక్రమాన్ని సుదీర్ఘకాలంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మంకీ బాత్ నిర్వహించడం జరుగుతోంది ఈ యొక్క కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసు కొని ముఖ్యంగా అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన విధానాలను తీసుకెళ్లాలనేటువంటి ఉద్దేశంతో ఫిబ్రవరి 22వ తేదీన జరగనున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించాలని ఎస్సీ మోర్చా నాయకులకు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా అన్నమయ్య జిల్లా బి కొత్తకోటలో ఉన్నటువంటి అంబేద్కర్ గురుకుల పాఠశాల యందు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించినటువంటి గోడ పత్రికలను ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నిమ్మనపల్లి పురుషోత్తం ఆధ్వర్యంలో పీలేరు తహసిల్దార్ శివ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిపెన్నడూ లేనివిధంగా భారతదేశాన్ని భారతదేశంలో జరుగుతున్నటువంటి వివిధ సామాజిక స్వచ్ఛంద కార్యక్రమాలు అన్నిటిపై స్పష్టమైనటువంటి ఆలోచన విధానంతో అన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న ఒక దారినిగా ప్రధాని నరేంద్ర మోడీని నిరూపించుకోవడానికి ఒక ప్రధానమైనటువంటి కార్యక్రమం మన్ కీ బాత్ అని దేశంలోని ప్రతి ఒక్క పౌరుని ఆలోచనను తాను వింటూ తన మనసులో ఉన్నటువంటి ఆలోచనలను అందరికీ పంచుతూ దేశం కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడడం జరుగుతుందని ఇటువంటి మహోన్నతమైనటువంటి కార్యక్రమాన్ని విద్యాలయాల కేంద్రంగా నిర్వహించడం ఎంతో గర్వకారణమని ఈ యొక్క నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం ద్వారా అంబేద్కర్ గురుకుల పాఠశాల యొక్క విద్యార్థుల అందరితో భారతీయ జనతా ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించి అందులో మొదటి రెండవ మూడవ స్థానాలను పొందినటువంటి విద్యార్థులను దేశంలోని అత్యున్నతమైనటువంటి విశ్వవిద్యాలయాల పర్యటనకు తీసుకువెళ్లడం జరుగుతుందని తద్వారా విద్యార్థుల్లో మరింత నైపుణ్యాన్ని పెంపొందించేటువంటి అవకాశం ఉంటుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు స్టేట్ కౌన్సిల్ నెంబర్ వెంకటరమణ కె.వి పల్లి మండలం అధ్యక్షుడు గుండ్లూరు రామానుజులు మహిళా నాయకురాలు సుధారాణి భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న తహసిల్దార్ తదితరులు

## మంచి ఫలితాలు సాధించాలి



వేంపల్లె:ఫిబ్రవరి 20(ప్రభాత వార్త)
పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెరుకూరు శ్రీనివాసులు ఆకాంక్షించారు. శుక్రవారం పదోతరగతి విద్యార్థినిలకు తన సొంత నిధులతో పెన్సిల్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ పరీక్షలకు సమయం దగ్గర పడుతోందని, ఏమాత్రం సమయాన్ని వృథా చేయకుండా ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చదవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సొంతం చేసుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఫలితాల అనంతరం ఉన్నత విద్యకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉన్న జడ్పీ ప్లస్ లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆవుల వెంకట్, సురేష్ రెడ్డి, పిడి జయప్రద, పద్మావతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## శనగ రైతులు సద్వినియోగం చేసుకోవాలి



యార్డులలో రైతులు అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ ఎండి పరిమళ జ్యోతి, డీసీఎంఎస్ మేనేజర్ ఖాదర్ వల్లి, తాసిల్దార్ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో రామనాథరెడ్డి, శివరామకృష్ణారెడ్డి మరియు రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

దువ్వూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన దువ్వూరులో మార్కెటింగ్ శాఖ శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. మండలంలో ఎవరైనా శనగ పంటను సాగు చేసుకొని ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. శనగలు దిగుబడి వచ్చి ఉంటే రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి ముందుగా తమ శనగలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. క్వింటాలుకు 5875 రూపాయలు చెల్లిస్తారని 14శాతం తేమ ఉండాలన్నారు. రైతులు తమ సంచులతో, సొంత రవాణాతో తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్ర వద్ద శనగ నాణ్యతను పరీక్షించి, జల్లెడ వేసి మార్క్ ఫైడ్ సంచులలో నింపుకుంటారన్నారు. అన్ని సక్రమంగా జరిగిన తర్వాత 15 రోజుల లోపల రైతు ఖాతాకు శనగ డబ్బు జమ చేస్తారన్నారు. శనగా సాగుచేసిన రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## జాతీయ సదస్సులో అన్నమాచార్య విద్యార్థుల

రాజంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



కడపలోని కెఒఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ సదస్సులో అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రతిభా చాటారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న అనేక ఇంజినీరింగ్, పీజీ విద్యాసంస్థల విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో కమ్మర కల్యాణి , కుమ్మేతా భారతి కోడ్ ఓ వార్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని సాధించారు. అలాగే బోయిలా హిమజ, వెల్తూరి హసీనా, మొరసా మంజుల, తల్లా హర్షిత విద్యార్థులు కూడా అదే పోటీలో పాల్గొని విశేష ప్రతిభను ప్రదర్శించారు. వారు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకుంటూ, జాతీయ స్థాయిలో ప్రతినిధులుగా నిలిచారు.విద్యార్థుల విజయాన్ని ఉప కులపతి డా. ఈ. సాయిబాబా రెడ్డి , ఎంసీఏ హెచ్ ఓ డి డా. సి. మధనకుమార్ రెడ్డి అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించి, వారిని ప్రగతిపథంలో నడిపిస్తాయని పేర్కొన్నారు.

## రజకులు దోబీ ఘాట్ ఉపయోగించుకుంటే అభ్యంతరం లేదు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త



కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని గ్రీన్ ల్యాండ్ విల్లా వాసులు శుక్రవారం స్థానిక గ్రీన్ ల్యాండ్ ప్రాంగణంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తమ విల్లాస్ సమీపంలో ఉన్న మోడమీదిపల్లె రజకులకు సంబంధించిన దోబీ ఘాట్‌లో వారు కులవృత్తి చేసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ దాదాపు గత నాలుగైదు సంవత్సరాలుగా వారు ఈ ప్రాంతంలో ఎటువంటి కుల వృత్తి చేయడం లేదని వివరించారు. కాగా ఇటీవల వారిలో పలువురి ద్వారా తమకు తెలిసిన ప్రకారం అక్కడ వారు గుడి కానీ, ఫంక్షన్ హాల్ కానీ ఏర్పాటు చేయ నున్నారని, లేదా ఒక రూం ఏర్పాటు చేయడం, వెంచర్ కూడా వేయాలనే యోచన వుందని తెలియడంతో తాము వాటికే అభ్యంతరం తెలుపామని వివరించారు. వారు వచ్చి వారి కుల వృత్తి నిర్వహిస్తే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. తహసీల్దార్ కూడా వారికి అదే విధంగా తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ల్యాండ్ విల్లాస్ కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓబుళపతి, ట్రెజరర్ ప్రతాపరెడ్డి, కాలనీ వాసులు రామకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF SURNAME
I MADAMANCHI VASANTHA (Old Name), W/o MADDIPATLA VENKATESWARA RAO, Residing at D.No. 3-37, Kammapalli, Diguvagottiveedu, Chinnamandem (M), Annamayya Dist, Andhra Pradesh. hereby declare that I have changed my Surname as MADDIPATLA VASANTHA (New Name).

CHANGE OF SURNAME
I MADDIPATLA VENKATESWARA RAO PRASANNA (Old Name), D/o MADDIPATLA VENKATESWARA RAO, Residing at D.No. 3-37, Kammapalli, Diguvagottiveedu,Chinnamandem (M), Annamayya Dist, Andhra Pradesh. hereby declare that I have changed my as MADDIPATLA PRASANNA (New Name).

# మహిళలు, బాలికలపై అత్యాచారాలు అరికట్టాలి : ఐద్వా

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.

మదనపల్లెలో రిషిక్రప్రియపై హత్యాచార దుర్ఘటన మరువక ముందే రాష్ట్రంలో పసిపిల్లలపై అటువంటి అత్యాచారాలు జరగడాన్ని ఐద్వా మదనపల్లె తీవ్రంగా ఖండించింది. శుక్రవారం మదనపల్లె విజయనగర్ కాలనీలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించి మహిళలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ మాట్లాడుతూ రిషిక్రప్రియ హత్యాచారం సంఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గంజాయి మత్తుపదార్థాలు వినియోగిస్తూ చిన్నపిల్లలపై హత్యాచారాలు చేస్తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ దుర్ఘటన జరిగిన రెండు రోజులకే పీలేరులో చిన్నపిల్లపై అత్యాచారం చేసిన యువకుడిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడే కాకుండా గాజువాకాలో కూడా ఇటువంటి దుర్ఘటన జరగడాన్ని తప్పుపట్టారు. కూటమి పాలనలో ఓ మహిళ హోమ్ మంత్రిగా ఉన్నా మహిళలు, బాలికలపై ఇలాంటి అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోవడం సిగ్గు చేటన్నారు. యువకులు పెడదారి పట్టేందుకు కారణ భూతమైన గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు తగిన చర్యలు తీసుకొని మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మదనపల్లె పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షాహినా, రెడ్డి ప్రసన్న, నాయకురాళ్లు అంజలి, లక్ష్మి, రమణమ్మ, కుమారి, సిఐటీయు జిల్లా కోశాధికారి హరిశర్మ తదితరులు పాల్గొన్నారు.




## ఏపీ ఎన్జీవో సంఘ మహిళా విభాగం ఏర్పాటు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ఎన్జీఒ హోమ్‌లో తాలూకా అధ్యక్షులు రామసుబ్బయ్య, సెక్రెటరీ ప్రమీల వారి ఆధ్వర్యంలో ఉమెన్ వింగ్ ఏర్పాటయింది. చైర్మన్‌గా అరుణాదేవి, కన్వీనర్‌గా విజయేశ్వరి, ట్రెజరర్‌గా దేవమని, వైస్ చైర్మన్లు దీప్తి, గంగాదేవి కోకన్వీనర్లు విజయ, రాజ్యలక్ష్మీ సభ్యులుగా సుభాషిని, సుమబిందును ఎన్నుకున్నారు. తదుపరి తాలూకా అధ్యక్షులు రామసుబ్బయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు తాలూకా ఎన్జీవో అసోసియేషయన్‌లో ఏ కార్యక్రమం జరిగిన మహిళలు అత్యధికంగా పాల్గొనడం వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, అలాగే మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా చేస్తున్న పలు రకాల కార్యక్రమములలో అత్యధికంగా మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యన్జిఓస్ కార్యదర్శి ప్రమీల, కోశాధికారి సదాశివయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్, అశోక్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ నాగార్జున, వరప్రసాద్ జాయింట్ సెక్రటరీ నారాయణరాజు, మధుసూదన్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన్ రెడ్డి, డిఇసి మెంబర్ నరసింహ, సచివాలయ ఉద్యోగుల సెక్రటరీ ఓంకార్, ఆయుష్, మహేశ్వరయ్య పాల్గొన్నారు.

## మార్చి 7న నారీశక్తి సదస్సు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చే నెల (మార్చి) 7వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారీ సదస్సు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజేఏసీ) రాష్ట్ర కార్యదర్శి పద్మజ, నీలావతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రమాదేవిలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహిళా నేతలతో పాటు సంఘం జిల్లా నాయకులు కూడా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు గురు ప్రసాద్, కార్యదర్శి గంగయ్య గౌడ, ఉమాశంకర్, రఫీ, బాబు, చాముండేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.

విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జన్మదిన, వర్ధంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మదనపల్లె బలిజ సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మదనపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించిన శ్రీకృష్ణదేవరాయలు కేవలం గొప్ప పరిపాలనా దక్షుడే కాక, అష్టదిగ్గజ కవులను పోషించి తెలుగు భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటిన కవిరాజని కొనియాడారు. నిన్నటి రోజున శాసనసభలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకృష్ణదేవరాయల ఔన్నత్యాన్ని వివరించి, వారి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కోరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనిపై సభాపతి రఘురామకృష్ణంరాజు సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతమున్న రాయలవారి విగ్రహం ఏర్పాటులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునిరత్నం, వై.ఎస్, మహర్షి (భాస్కర్), ఆర్. ప్రసాద్, జి. రాము, బి. జయరామ్, కె. ఆంజనేయ కుమార్, కాలవపల్లి కృష్ణమూర్తి, ఆకుల కృష్ణమూర్తి, ఎం.ఆర్. సుధాకర్, హిందూ చైతన్య వేదిక బాలాజి, రెడ్డి శ్రీనివాస్, నరేంద్ర రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఢీకొన్న కారు, పరిస్థితి విషమం

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.



ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిని కారు ఢీకొనడంతో గాయపడింది. ఈ సంఘటన శుక్రవారం పుంగనూరులో జరిగింది. ఘటనపై బాధితురాలి కుటుంబసభ్యుల కథనం మేరకు.. పుంగనూరు పట్టణం, స్వాతి కాలనీకి చెందిన శనగప్ప కుమార్తె మేఘమాల (5) ఇంటిముందు ఆడుకుంటుండగా అటు వైపు వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితురాలిని తల్లిదండ్రులు వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించి, పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. పుంగనూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గంగమ్మ వైష్ణవీమాతలకు రాహుకాలాభిషేకాలు

చౌడేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రాహుకాల సమయంలో శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ, పుదిపట్ల వైష్ణవీ మాతా ఆలయాల్లో విశేషాభిషేకాలు జరిగాయి. ఆయా ఆలయాల్లో ఉదయాన్నే అమ్మవార్లకు పంచామృతాభిషేకం, అలంకరణగావించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ముడుపులు చెల్లించారు. రాహుకాల సమయంలో పూజలో పాల్గొనడం వల్ల కుటుంబాలు, లోకం సుభిక్షంగా వుంటుందని పండితులంటున్నారు. బోయకొండలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుదిపట్లలో ఆలయ నిర్మాణదాత వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## మహిళలు అప్రమత్తంగా వుండాలి

చౌడేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త




పత్రాలందిస్తున్న బ్యాంకు మేనేజర్లు

డిజిటల్ సమాజంలో మహిళలు అప్రమత్తంగా వుండాలని వెలుగు ఎపిఎం సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ బాలసముద్రంలో విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై వెలుగు మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలోని ఎంపిక చేయబడ్డ గ్రామసమాఖ్యల ప్రతినిధులకు బ్యాంకర్లచే శిక్షణలిస్తున్నట్లు ఆయన వివరించారు. వారందరూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించి చైతన్యవంతులు చేస్తారన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు కాబట్టి గుర్తు తెలియని వ్యక్తులు మేనేజర్లమంటూ ఆధార్‌కార్డు, ఓటీపీలు వంటివి అడుగుతారనీ అలాంటి వారిపట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. అనంతరం వివిధ రకాల ఇన్సూరెన్స్‌లు, సైబర్‌క్రైమ్ లాంటి వాటిపై అవగాహన కల్పించారు. విడ్స్ సంస్థ ప్రతినిధి నూర్ ఆలీ, ఎఫ్‌పిఓ ఎపిఎం కుమార్, సిఆర్‌పి రేణుకాబాయి, సంఘమిత్రలు, ఐకెపి మహిళలు పాల్గొన్నారు.

## బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎస్సై

సిద్ధవటం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



బాల్యవివాహ విముక్తి ప్రచార రథాన్ని ఎస్సై హారిక ప్రారంభించారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఎస్సై హారిక మాట్లాడుతూ ఆడపిల్లలకు బాల్య వయసులో వివాహాలు చేయడం పట్ల చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు మీ పిల్లలను ఉన్నతమైన స్థానానికి వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను చదివించి బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని బాల్య వయసులో వివాహాలు చేయడం పట్ల వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు కమ్యూనిటీ సోషల్ వర్కర్ కీర్తివర్ధన్ మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు ప్రచారం చేస్తున్నామని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి

వీరపునాయునిపల్లి ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ప్రతి ఒక్క రైతు విశిష్ట సంఖ్య కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని వ్యవసాయ శాఖ జెడి మండలంలోని చంద్రనాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొమ్మద్ది గ్రామంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను 28వ తారీఖు లోపు ప్రతి రైతు వారి పొలం కలిగిన రైతు సేవా కేంద్రం నందు సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి రైతు విశిష్ట సంఖ్యను ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్ నందు నమోదు చేసుకున్న వారికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు జమ అవుతాయని తెలిపారు. ఈ ఫార్మర్ ఐడి తోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలకు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. అలాగే యూరియా వాడకంపై వ్యవసాయ శాఖ రూపొందించిన కరపత్రాలను విడుదల చేశారు. రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకుని వాటి నివేదిక ఆధారంగా ఏ ఏ పోషక విలువలు వాడాలో వాటి ప్రకారం రసానికిక ఎరువులు వినియోగించాలన్నారు. కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ శనగ పంటను మద్దతు ధరకు విక్రయించాలనుకొనే రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్యామ్ బాబు వ్యవసాయ సహాయకులు గంగాదేవి మరియు రైతులు పాల్గొన్నారు.

## దాతలచే శుద్ధజల యంత్రం బహూకరణ

పుదిపట్ల(చౌడేపల్లి), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



శుద్ధజల యంత్రాన్ని ప్రారంభిస్తున్న దాత

పాఠశాలలోని విద్యార్థులకు దాతలచే శుద్ధజల యంత్రం బహూకరించడింది. మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల ఉన్నతపాఠశాలకు బెంగళూరుకు చెందిన ప్రసాద్ రెడ్డి, ప్రణయ్‌రెడ్డిలు రూ. లక్ష విలువ చేయు శుద్ధజలయంత్రాన్నందించారు. వేసవిలో విద్యార్థులకు ఈ యంత్రం ఉపయోగకరంగా వుంటుందని ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అన్నారు. దాతలకు విద్యాకమిటీ ఛేర్మన్ మనోహర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

సిద్ధవటం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలకు గృహ అవసరాలకు మాత్రమే ఉచిత ఇసుక రవాణా సడలింపు చేసిందని ఉచిత ముసుగులో పెన్నా నదిలో అక్రమంగా ట్రాక్టర్ ద్వారా కడపకు తరలింపు చేస్తే కఠినమైన చర్యలు తప్పవని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు ఇసుక అక్రమ రవాణా దారులకు హెచ్చరించారు. సిద్ధవటంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పనులు చేపట్టేందుకు పెన్నా పరివాహ ప్రాంతాల వాసులకు మాత్రమే ఉచితంగా రవాణా చేసుకోవచ్చని ఆదేశాలు ఇచ్చారని కొంతమంది ప్రజలకు ఇబ్బందికరంగా మాచుపల్లి, దేగనవారిపల్లి, లింగంపల్లి, ఉక్కాయ పల్లె గ్రామాలనుండి అక్రమంగా ఇసుక ట్రాక్టర్ల ద్వారా బండి కనుమ నుండి కడపకు ప్రతినిత్యం తరలిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో అక్రమ ఇసుక రవాణా జరగకుండా పెన్నా నదిలో జెసిబి యంత్రాలతో అక్రమ ఇసుక రవాణా నియంత్రణ కొరకై రహదారులు తొలగించామని అక్రమంగా ఇసుక తరలింపు చేస్తే చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు హెచ్చరించారు.

## సేవా గుణమే మానవత్వానికి ప్రతీక

ప్రొద్దుటూరు అర్బన్,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభాహాన్‌ను సంప్రదించగా వారు స్పందించి శుక్రవారం హిందు సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుభాహాన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,ఈశ్వర్ వర్ధన్ రెడ్డి,శ్రీనాథ్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు.చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు.మేఐహెల్ప్యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు.

## మాబు కుటుంబానికి టిడిపి అండగా నిలుస్తుంది

తంబళ్లపల్లె ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

టిడిపి సీనియర్ మైనార్టీ నేత పీర్ల మాబు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నేతలు హామీ ఇచ్చారు. శుక్రవారం టిడిపి నేతలు పీర్ల మాబు భౌతికకాయానికి నివాళులర్పించి మండలంలో కరుడుగట్టిన టిడిపి నాయకుడు మాబు లేని లోటు ఎవరూ తీర్చలేరని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ తరపున ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి భవిష్యత్తులో పార్టీ అధిష్టానం సూచనతో వారికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ ఓదార్పులో టిడిపి నాయకులు తులసీధర్ నాయుడు, దేరంగుల చంద్రమోహన్, రామచంద్ర, నరసింహులు, ఆదిరెడ్డి, చిన్న రెడ్డప్ప, శివరాం, రామలింగారెడ్డి, సామిరెడ్డి, నిజాముద్దీన్, జయరాం రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మదనమోహన్ రెడ్డి, లోకేష్ రెడ్డి, సలాది రాజశేఖర్, చంద్ర నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో మహిళలు వ్యాపారవేత్తలు

తంబళ్లపల్లె ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :




ప్రభుత్వ పథకాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో భవిష్యత్తులో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని పరిశ్రమల ప్రోత్సాహిక అధికారులు డి.శంకరప్ప, కే.నాగార్జునలు సూచించారు. శుక్రవారం శ్రీ శక్తి భవన్‌లో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం సారథ్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. మహిళలు వ్యాపార ప్రణాళికలతో అవగాహన పొంది బ్యాంకుల ద్వారా ముద్ర, పిఎం ఈజిపి రుణాలు పొంది వ్యాపార, సేవాపరిశ్రమల రంగాలలో వారికి అవసరమైన ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. మహిళలు వ్యాపారాలపై అవగాహన పొంది వినూత్న ఉత్పత్తి రంగాల అవకాశాలపై దృష్టి సారించాలన్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. తద్వారా ఆన్లైన్ చేసుకొని రుణం పొంది 35!! సబ్సిడీ పొందాలన్నారు.ఈ అవకాశాన్ని మహిళా సంఘాలు, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, సీసీలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, యానిమేటర్లు, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

## రైతు ఐడి వ్యవసాయ భవిష్యత్తుకు భద్రత

తంబళ్లపల్లె ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

రైతులు ఐడి నమోదుతో భవిష్యత్తులో వ్యవసాయ భద్రతతో పాటు సంక్షేమ పథకాలకు జీవనాడిగా నిలుస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రమణ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు ఐడి రైతే స్వయంగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆధార్ నెంబర్తో నమోదు లేదా సమీప రైతు సేవా కేంద్రం ద్వారా చేసుకోవచ్చన్నారు. ఐడి నమోదుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ అవసరమన్నారు. ఐడి నమోదుతో పీఎం కిసాన్ ఆర్థిక సాయంతో పాటు పంటల బీమా ఇతర వ్యవసాయ పథకాలకు దోహదపడుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు సేవ కేంద్రం ద్వారా 11 నెంబర్ల గల ఐడి నెంబర్ పొందాలన్నారు. ఆయన వెంట గ్రామ వ్యవసాయ అధికారులు సురేష్, రెడ్డిశేఖర్ తదితరులు ఉన్నారు.

## హౌస్ హోల్డ్ సర్వే వేగవంతం చేయండి.

తంబళ్లపల్లె ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులు హౌస్ హోల్డ్ సర్వే వేగవంతం చేయడానికి కృషి చేయాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని గుండ్లపల్లి పంచాయతీలో సుడిగాలి పర్యటన చేసి సచివాలయ సిబ్బంది చేపట్టిన హౌస్ హోల్డ్ సర్వేపై ఆరా తీశారు. హౌస్ హోల్డ్ సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని ప్రతి కుటుంబాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఇప్పటికీ మండలంలో 69 శాతం సర్వే పూర్తయిందని త్వరలో హౌస్ హోల్డ్ సర్వే పూర్తి చేయడానికి సచివాలయ ఉద్యోగులను పరుగులు పెట్టిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో మారుతి కుమార్, కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఈఓ సురేష్, పద్మావతి, భాస్కర్ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ముద్దనూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలో శనివారం నాడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ ఏఈ శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగల వెంబడి చెట్ల కొమ్మలను తొలగించడం, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల, విద్యుత్ తీగలు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం వలన పట్టణ ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఏపీ మోడల్ స్కూల్లో దరఖాస్తులు

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఏపీ మోడల్ స్కూల్లో 2026, 27 విద్యాసంస్థలకు సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 23 నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వారాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా ఈనెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చన్నారు ఆన్లైన్‌కు విద్యార్థి చదువుతున్న స్టడీ సర్టిఫికెట్ అమ్మ నాన్న విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్లు ఆన్లైన్ లో పొందుపరచాలన్నారు ఎస్సీ ఎస్టీలకు 125 రూపాయలు బీసీ ఓసీలకు 200 రూపాయలు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ఏప్రిల్ 12వ తేదీన ఆదివారం ఏపీ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు పూర్తి చేసిన దరఖాస్తులను ఏపీ మోడల్ స్కూల్ లో అప్పగించాలన్నారు. వివరాలు కోసం 77 806 24 220 నెంబర్‌ని సంప్రదించమన్నారు.

## మానవహక్కుల కౌన్సిల్‌చే సెక్రటరీకి సత్కారం

మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :




సత్కరిస్తున్న దృశ్యం

విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ జనరల్ సెక్రటరీ కవితారాణిని మానవహక్కుల కమిషన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థ నందు నిరాదారణకు గురైన 90మంది చిన్నారులు, 10మంది వృద్ధులతో దాతల సహకారంతో సంస్థ నడుపుతూ పిల్లల హక్కుల కోసం ప్రతి క్షణం పనిచేసినందుకు ఈ సత్కారం లభించడం మరింత బాధ్యత పెంచిందన్నారు. జాతీయ హ్యూమన్‌రైట్స్ ప్రోడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ హ్యూమన్‌రైట్స్ కాన్ఫరెన్స్‌లో ఈ సత్కారం లభించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం మానవహక్కుల గురించి ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రసన్నకుమార్, ఛైర్మెన్ వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

రామసముద్రం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రామసముద్రం మండలంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ దరఖాస్తుల కొరకు గడువు ఈనెల 24 నుండి మార్చి 31వతేది వరకు ఉంటుందని, ఏపిఎంయస్. ఎపిసిఎఫ్ ఎస్ఎస్ ఇన్ లేదా సిఎస్ఈ.ఎపి. గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఓసి బిసి, ఈడబ్ల్యూఎస్ వారికి పరీక్ష రుసుము200 రూపాయలు, ఎస్సి ఎస్టి ల వారికి 125 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఎంపిక విధానం ప్రవేశ పరీక్షలలో సాధించిన మార్కులు మరియు రిజర్వేషన్ల యొక్క నిబంధన ప్రకారం సీట్లు కేటాయించబడతాయని, ఆసక్తి గల విద్యార్థులు గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్ష రామసముద్రం ఆదర్శ పాఠశాలలో ఏప్రిల్ 4వ తేదీన ఉంటుందని తెలిపారు.

## చోరీ పై కేసు నమోదు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.

మదనపల్లెలో నాలుగు రోజుల క్రితం ఓ ఇంటిలో జరిగిన చోరీపై కేసు నమోదు చేసినట్లు ఒకటవ పట్టణ సిఐ మమ్మద్ రఫీ తెలిపారు. శుక్రవారం సిఐ మాట్లాడుతూ పటేల్ రోడ్, విశ్వకిరణ్ ఆస్పత్రి సమీపంలోని అమ్మినేని వీధిలో కాపురం ఉంటున్న మాజీ సైనికుడు రెడ్డి ప్రసాద్ శివరాత్రి పండుగ సందర్భంగా ఇంటికి తాళాలు వేసుకుని నిమ్మనపల్లె మండలం, తవళంలో ఉన్న తమ్ముని ఇంటికి వెళ్లాడన్నారు. మరుసటి రోజు ఇంటికి రాగా అప్పటికే దొంగలు పడి, ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువాలో ఉన్న రూ. 5 లక్షల విలువైన నగలు, నగదు ను దొంగలు అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు విచారణ చేపట్టి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

## క్షయ వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



క్షయ వ్యాధిగ్రస్తులను వెలు వేయకుండా వారిని ఆదరించాలని క్షయ వ్యాధి సూపర్వైజర్ హరి పేర్కొన్నారు. క్షయవ్యాధి వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పర్వతరెడ్డిగారి పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్షయ వ్యాధిగ్రస్తులను దూరం చేయకుండా వారిని ఆదరించాలని ప్రతి బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. అంతేకాకుండా మందులకు సరిపడి ప్రభుత్వం ప్రతినెల రూ.1000 వ్యాధిగ్రస్తునికి అందజేస్తుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు వారం రోజులు పాటు వరుసగా దగ్గు జలుబు జ్వరం శరీరము నొప్పులు కీళ్ల నొప్పులు ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవికుమార్ పిడి షర్మిల రవీంద్ర శ్రీనివాసులు ఎమ్మెల్ హెచ్పి వెంకట్ రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనికీ

రామసముద్రం పిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని ఎలావా నెల్లూరు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం మండల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్‌ప గఫూర్ ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలో గ్రామ సచివాలయం సిబ్బంది హాజరును పరిశీలించారు. అలాగే ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ రకాల సర్వేల ప్రగతిని సిబ్బందితో సమీక్షించారు. ఆయన సిబ్బందితో మాట్లాడు తూ గ్రామపంచాయతీలో పన్నుల వసూళ్లు ఈనెల లో పల వసూళ్లు చేయాలని పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రసాద్ తెలియజేసారు. అలాగే గ్రామ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును తనిఖీ చేసి వర్మీ కంపోస్టు తొట్టెలను పరిశీలించి సంతృప్తిచెందారు. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్ పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు ఒకటి నొక్కాలని దీనిపట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ సర్పంచ్ ఉదయ్ శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 97 వేల 22 రూపాయలు

రామసముద్రం పిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం కొండపై వెలిసిన వాళీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా భక్తులు హుండీ సమర్పించిన కానుకలను శుక్రవారం దేవాదాయ, ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ రాఘవేందర్ అర్చకులు లోకనాథం దీక్షితులు, గ్రామ ప్రజలు సమక్షంలో లెక్కించారు, రూ. 97 వేల 22 రూపాయలు అంతర గంగమ్మ హుండీ ఆధాయం 1301రూపాయలు వచ్చినట్లు ఈఓ రమణ, ఇన్స్పెక్టర్ శశికుమార్, బాలాఅంకప్ప వెంకటరమణ, జయభగవాన్ తెలిపారు. ఈ మొత్తం నగదు ను ఆలయ ఖాతాకు జమ చేయనున్నట్లు తెలిపారు.దేవాదాయ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది చే ఉత్సవ విగ్రహాలను బల్లసముద్రంగ్రామంలో గ్రామస్థులు సమక్షంలో గర్భ గుడిలో పెట్టడం జరిగింది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న మణికంఠ, రాజశేఖర్, వెంకటరెడ్డి, వానేష్ కుమార్, మల్లప్ప, వాలిరెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

## అన్యాయం చేయలేదు..

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి జిల్లాతో పాటుగా రాష్ట్రం అభివృద్ధి జరుగుతున్నదని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి అన్నారు. రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఇటువంటి సమయంలో అన్యాయం జరుగుతుందని కొంతమంది మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తనూ ఎవరికీ అన్యాయం చేయలేదనీ బిల్డప్ సర్కిల్లో స.నెం.307 2ఎ స్థలం తమ దేనన్నారు. ప్లాట్లు వేసుకుంటున్నానన్నారు. ఎవరిది మేము ఆక్రమించుకోలేదని స్పష్టం చేశారు. నేడు సర్వే జరుగునట్లు చెప్పారు.

## నేడు శ్రీ పోలేరమ్మ తిరుణాల

గాలివీడు, ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):

మండల కేంద్రం శెట్టివారిపల్లెలో వెలసిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరుణాల శని, ఆదివారాలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21వ తేదీ శనివారం అమ్మవారికి సిద్దలకూడు నైవేద్యంతో తిరుణాలకు అంకురార్పణ చేసి రాత్రికి చెక్కభజనలు, చాందినీబండ్లు, కోలాటాలతో నిండు తిరుణాల మారుతుందన్నారు. 22వ తేదీ ఆదివారం ఉదయం మహిళలు, బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకోకున్నారు. సాయంకాలం అసాధుని కథతో తిరుణాల ముగియనున్నట్లఉ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

## బస్సు నుంచి జారిపడిన వృద్ధుడు మృతి

గాలివీడు, ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):

మండలంలోని వెలిగల్లు ఇందుకూరివాండ్లపల్లె వద్ద బస్సు నుంచి దిగబోయి జారిపడని వృద్ధుడు బోడెప్పనాయుడు(77) మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తూముకుంట గ్రామం కొండకిందపల్లెకు చెందిన బోడెప్పనాయుడు గురువారం రాత్రి 7 గంటలకు ప్రమాదవశాత్తూ బస్సు దిగుతుండగా కిందపడిపోయి గాయపడ్డాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా ఆయనను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యలోనే పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి చేరుకునే సరికి తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## ప్రపంచ శాంతి మహాసభలను విజయవంతం చెయ్యాలి

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



ఆధిపత్యపోరుతో యుద్ధకాంక్షతో ఆయుధాలు కొనుగోలు కారణంగా చిన్న దేశాలు నలిగిపోతూ అభివృద్ధి కుంటుపడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పెనుగొండ పుల్లయ్య తెలిపారు. ప్రపంచ శాంతిగణ కె.ఎ. పాల్ అద్వర్యంలో జరుగుతున్న ప్రపంచ శాంతి సభలకు ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. శుక్రవారం కడపలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 22 వ తేదిన చెన్నైలో వైఎంసిఎ లో జరగబోయే ప్రపంచ శాంతి మహాసభలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలిపించారు. ఏఐవైహెచ్పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య, వైస్ ప్రెసిడెంట్ రమణ పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే తోనే దోమల నియంత్రణ సాధ్యం



బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

దోమల నియంత్రణ ప్రజల సమిష్టి భాగస్వామ్యంతోనే సాధ్యమని మలేరియా ఉప విభాగ అధికారి టి. నరసింహా రెడ్డి తెలిపారు. బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామంలో శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలోని ఇళ్లను సందర్శించి బానలు, ఫ్రిజ్‌లు, డ్రమ్‌లు, టైర్లు, కూలర్లు వంటి చోట్ల నీరు నిల్వ ఉండకుండా పరిశీలించారు. ప్రతి ఇంట్లో ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తే దోమల పెరుగుదలను నివారించవచ్చని సూచించారు. దోమతెరలు వాడటం మంచిదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి వడగట్టిన నీటినే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల వల్ల మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఏ జబ్బు వచ్చినా భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని చెప్పారు. 104 సేవలు, గ్రామ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం పొందాలని సూచించారు. చిన్న అనారోగ్యాలకు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు వి. జనార్దన్ రావు, సముదాయ ఆరోగ్య అధికారి హర్షిత, ఏఎన్ఎం వాణి, ప్రధానోపాధ్యాయుడు వి. రామ్ మోహన్, కె. గురువిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.



మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలకు ఉపక్రమించింది. మైనర్లు డ్రైవింగ్ చేసినా, నిబంధనలకు విరుద్ధంగా ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడినా భారీ జరిమానాలు తప్పవని డీఎస్పీ మహేంద్ర హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, పట్టుబడిన వారికి మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం భారీగా జరిమానా విధిస్తామన్నారు. అలాగే, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ (ముగ్గురు ప్రయాణించడం) చేస్తూ పట్టుబడితే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి భారీ జరిమానా వసూలు చేస్తామన్నారు. ట్రాఫిక్ తనిఖీల్లో మొదటిసారి పట్టుబడిన మైనర్లు పోలీస్ కార్యాలయంలో ఉంచి, వారికి, వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ నియమాలపై కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఒకవేళ రెండోసారి కూడా నిబంధనలు ఉల్లంఘిస్తూ పట్టుబడితే, వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు సూచిస్తామన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని డీఎస్పీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమానిపై లేదా తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వెలుగుస్కూల్‌లో కొవ్వుత్తులతో ఘననివాళి




కొవ్వుత్తులతో నివాళులర్పిస్తున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం రుషిక్రప్రియ దారుణ హత్య ఘటనపై కొవ్వుత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలుగు స్కూల్ కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు విలువలతో కూడి విద్యతో పాటు సంస్కారం నేర్పించాలని, శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, భావోద్వేగంగా బావాలను అదుపులో పెట్టుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ క్రూర మృగాలు కూడా వాటికి మనం హాని చేస్తేనే మనకు అవి హాని తలపెడుతాయన్నారు. మంచితనం అనే ముసుగులో మానవ మృగాలు మారి ఎన్నో దారుణాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ గీత, ఈసి సభ్యులు సుజాతలు రుషిక్రప్రియకు ఆత్మశాంతి కోసం కొవ్వుత్తులు వెలిగించి నివాళులర్పించారు.

## జాబ్ మేళాలో 117 మందికి ఉద్యోగావకాశాలు



బద్వేలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మరియు జిల్లా ఎంప్లాయిమెంట్, తదితర సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వీరారెడ్డి కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోని నిరుద్యోగ యువత ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ప్రతి నెలా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 16 సంస్థల ప్రతినిధులు హాజరై అభ్యర్థులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 225 మంది అభ్యర్థులు పాల్గొనగా, 117 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## గోపవరం వృద్ధులకు తక్షణ సహాయం

గోపవరం. ఫిబ్రవరి. 20. ప్రభాతవార్త.

గోపవరం మండలం రేకలగుంట గ్రామానికి చెందిన అన్నాచెల్లెళ్ల బంధం"గా సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన వృద్ధుల పరిస్థితి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి చేరింది. ఆయన ట్విట్టర్ ద్వారా వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించగా, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వెంటనే స్పందించి తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, గోపవరం తహసిల్దార్ జీవన్ చంద్రశేఖర్ మరియు సిబ్బంది కలిసి వృద్ధులు నివసిస్తున్న పీపీ కుంట ప్రాంతానికి వెళ్లి వారి పరిస్థితిని పరిశీలించారు. అందుబాటులో ఉన్న పొంతగిరి లక్ష్మీనారాయణమ్మకు ఆధార్ కార్డు లేకపోవడంతో వెంటనే స్థానిక సచివాలయంలో ఆధార్ నమోదు చేయించారు.అనంతరం వృద్ధులను బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో ఉన్న ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించారు. ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్‌కు బాధ్యతలు అప్పగిస్తూ, వృద్ధుల బాగోగులు చూసుకోవాలని అధికారుల సూచనలు చేశారు. వారికి మూడు జతల బట్టలు మరియు రూ.5,000 నగదు సహాయం అందజేశారు. అలాగే నైట్ షెల్టర్‌లో చేర్పించి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



గాలివీడు, ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):

మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఈగల్ టీం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నివారణ, ఫోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యపరమైన మరియు చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. అలాగే బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, చిన్నారులపై జరిగే లైంగిక దాడులను నిరోధించేందుకు పోక్సో చట్టం కఠినంగా అమలులో ఉందని తెలిపారు. విద్యార్థులు తమ హక్కులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై యువతకు అవగాహన



పీలేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

ఫోక్సో చట్టంపై విద్యార్థులకు, యువతకు అధికారులు అవగాహన కల్పించాలని తహశీల్దార్ ఎం. శివకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణ శివారు ప్రాంతంలో ఓ కాలనీలో నాలుగేళ్ల చిన్నారిపై మైనర్ బాలుడు లైంగిక దాడికి ప్రయత్నించిన సంఘటన తెలిసిందేనన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇలాంటి సంఘటనలు పునరావృత్తంగా కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫోక్సో చట్టంపై ప్రతి నెలా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థులకు, తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ యుగంధర్, ఎంపీడీవో శివశంకర్, ఎంఈవో పద్మావతి, సీడీపీవో రాజమ్మ, ఆర మురగయ్య, ఏపీఎం జవహర్ బాషా, డాక్టర్లు రాధామాధవి, శిరీష పాల్గొన్నారు.

## శ్రీ శీతల గంగమ్మకు ప్రత్యేక పూజలు

సిద్ధవటం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మాధవరం1 గ్రామ పంచాయతీ పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ శీతల గంగమ్మకు శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇకపై ప్రతి శుక్రవారం రాత్రి దాతల సహకారంతో సంవత్సరం పొడవునా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. మెదటి సారిగా ఈ శుక్రవారం అన్నదాన కార్యక్రమానికి కీర్తిశేషులు ఉప్పల వెంకటేష్ ధర్మపత్ని లక్ష్మీదేవి దాతలుగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కడప ప్రకాష్ నగర్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్

కడప ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



వన్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి)కడప, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో కడప ప్రకాష్ నగర్‌లో స్పెషల్ క్యాంప్ ప్రారంభమైనది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యోగివేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రామిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సమాజ సేవలో భాగమై ఏడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం, ర్యాలీ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చురుకుగా పాల్గొని తమ వంతు సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివరామకృష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఏవో రమణారావు, అక్కడ మీకు కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, డాక్టర్ రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నీలయ్య, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మరియు డాక్టర్ ఎంవి సురేష్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమంలో మొదటి రోజు సందర్భంగా ప్రకాష్ నగర్‌లో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు.

## నీటిపాత్రలు దోమల ఆవాసాలుగా మారనివ్వొద్దు

రాయచోటి ఫిబ్రవరి20 ప్రభాతవార్త

ప్రజలకు ఆరోగ్య శాఖ సిబ్బంది విజ్ఞప్తివేసవికాలంలో పెంపుడు జంతువులు, పక్షుల కోసం ఉంచే త్రాగునీటి పాత్రలను నిర్లక్ష్యంగా ఉంచడం వల్ల అవి దోమల పెరుగుదలకు ఆవాసాలుగా మారుతున్నాయని ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజున ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా యండపల్లె విలేజ్ హెల్త్ సెంటర్ పరిధిలోని జంగంరెడ్డిగారి పల్లెలో ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో మాట్లాడుతూ ముఖ్యంగా ఏడిస్ ఈజిప్టి దోమలు నిల్వ నీటిలో గుడ్లు పెడతాయని, ఇవి డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయని వారు తెలిపారు.అలాగే ఇళ్ల ఆవరణలో, పెంపుడు జంతువుల బోనుల్లో, పక్షుల గూళ్ల వద్ద ఉంచే నీటి పాత్రలను ప్రతిరోజూ ఖాళీ చేసి శుభ్రంగా కడగాలని సూచించారు. కనీసం వారానికి ఒకసారి నీటిపాత్రలను ఎండలో ఎండబెట్టడం, అవసరమైతే మూతలతో కప్పి ఉంచడం ద్వారా దోమల నివారణ సాధ్యమవుతుందని వారు వివరించారు. పెంపుడు జంతువులు, పక్షుల సంరక్షణతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్య రక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆరోగ్య సిబ్బంది గుర్తుచేశారు. పరిసరాల పరిశుభ్రత పాటించి, నిల్వ నీరు ఎక్కడా ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చని ఆరోగ్య శాఖ ప్రజలను కోరింది. ఈ కార్యక్రమంలో యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్ యం.హేమలత, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి,యం.మురళీ మోహన్,ఏ.యన్.యం టి.సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టంతో కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయి




బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు వస్తాయని వరుణ్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వరుణ్ హై స్కూల్ ప్రాంగణంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫేర్వెల్ డే సభలో కరస్పాండెంట్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దల యందు భక్తి భావాలతో విద్యార్థినీ, విద్యార్థులు మెలగాలని, మంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్తు చక్కగా ఉంటుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయుడు ప్రణయ్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు రామయ్య ఓబులపతి నాగార్జున రామచంద్రారెడ్డి బాలసుబ్బయ్య పీవీ కళ్యాణి సుభాషిని సౌజన్య రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో అంగరంగ వైభవంగా పాల్గొని ఉరకలెక్కించారు.

## కూటమి వీరబాదుడు ప్రభుత్వం

వేంపల్లె:ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం, వీరబాదుడు ప్రభుత్వంగా తయారు కావడం శోచనీయం అని మాజీ ఎంపీ తులసిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా దంచుడు ప్రభుత్వంగా తయారైందని, తాము అధికారంలోకి వస్తే ఛార్జీలు, పన్నులు పెంచమని ఇంకా తగ్గిస్తామని ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ప్లేట్ ఫిరాయించిందని తులసిరెడ్డి అన్నారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో అదనపు భారం, వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పై 10 శాతం రహదారి భద్రతా సెస్సు, మద్యం బాటిల్ పై అదనంగా రూ.10 లు. దీంతో ఏడాదికి రూ.1391 కోట్లు అదనపు భారం, ఏపి లాటరీ ద్వారా రూ.3 వేల కోట్లు, ఆన్లైన్ గేమింగ్ పై పన్ను ద్వారా రూ.1400 కోట్లు, స్థానిక సంస్థల వినోద్ పన్ను రూ. 2300 కోట్లు, ఇలా అనేక రూపాల్లో బాదుడు కార్యక్రమం చేస్తోందని తులసిరెడ్డి తెలిపారు. ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థలు, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్, ప్రసాద్ గౌడ్, అమర్, ఉత్తన్న, రవీంద్రా రెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

## రత్నం పాఠశాలలో మోటివేషనల్ సెమినార్



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

బద్వేల్‌లోని రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రేరణాత్మక సెమినార్ నిర్వహించారు. పూణే నుండి విచ్చేసిన ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్లు బ్రదర్ జస్టిస్, సిస్టర్ అరోమా మరియు బ్రదర్ సోలోమన్ రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సెమినార్‌లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌తో పాటు చెడు అలవాట్ల నివారణ, నైపుణ్యాల అభివృద్ధి, లక్ష్య సాధనకు అవసరమైన ప్రణాళికాబద్ధమైన విధానాలపై అవగాహన కల్పించారు. పాజిటివ్ దృక్పథం అలవర్చుకోవడం, సెల్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రించడం, మద్యపానం మరియు ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం వంటి అంశాలపై స్పీకర్లు ప్రాముఖ్యతనిచ్చారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ రత్నం మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకుంటేనే విద్యార్థులు తమ లక్ష్యాలను సులభంగా చేరుకుంటారని తెలిపారు. సిస్టర్ అరోమా ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ దాగి ఉందని, అభ్యాసం ద్వారా దాన్ని వెలికితీయాలని పేర్కొన్నారు. స్పీకర్ల సందేశాలను బ్రదర్ సోలోమన్ రాజు హిందీ, ఇంగ్లీష్ నుండి తెలుగులోకి అనువదించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. సుబ్బయ్య, డైరెక్టర్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు సరోజమ్మ, బ్యూలా, అనూష, హరిత, కల్పన తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సోఫియా గుణశేఖర్, ఆఫ్రీన్, ఉమర్ తదితరులు సెమినార్ ద్వారా తమకు ఎంతో ఉపయోగమైందని అభిప్రాయపడ్డారు.

## పేకాట, గంజాయి వంటి వాటిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలో స్థానిక పోలీసులు ప్రజలకు పేకాట, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని మండలంలోని బురుజు మాదిగపల్లెలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘీక కార్యక్రమాలు, పేకాట, గంజాయి, మద్యం, సైబర్ నేరాలు, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వాటికి ప్రతి ఒక్కరూ ముఖ్యంగా విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా రోడ్డు భద్రతపై ప్రతి వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సదస్సులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమకు తీవ్ర అన్యాయం..

కడప కార్పోరేషన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

టిడిపి అధికారంలోకి వచ్చాక రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదని, ఉన్న ప్రాజెక్టులకు కూడా నీరు అందించడం లేదని, ఎగువ రాష్ట్రం మహారాష్ట్రలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచుతుంటే బాబు ప్రభుత్వం చోద్యం చూస్తుందని వైసిపి రాష్ట్ర నాయకుడు శైలజానాథ్, కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యే డా.సుధా, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి విమర్శించారు. శుక్రవారం కడపల విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం కారణంగా కృష్ణానది పరివాహ ప్రాంతానికి నీటి కొరత ఏర్పడుతుందని, తద్వారా పంటలు పండే అవకాశమే కోల్పోతామని, సీమప్రాంతమంతా ఎడారిగా మారే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని జగన్ ప్రారంభిస్తే సీఎం చంద్రబాబు పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో కడప మేయర్ పాకా సురేష్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, వైసిపి నాయకులు కిషోర్, సంపత్, నిరంజన్ పాల్గొన్నారు.




## మహిళ ఆరోగ్యమే ఆ కుటుంబానికి శ్రీరామరక్ష



తంబళ్లపల్లె ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబానికి ఆమె శ్రీరామరక్షగా నిలుస్తుందని డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు హితబోధ చేశారు. శుక్రవారం ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో రైతు సాధికారిక సంస్థ ఫుడ్ బాస్కెట్ కార్యాచరణ, అమలు సామర్థ్య పెంపుపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణతో పాటు ప్రకృతి వ్యవసాయం, జీవన ఎరువులు, కషాయాలతో పండిన పంటలు ఆరోగ్యానికి శ్రేయస్కరమన్నారు. మహిళా సంఘాలు ఫుడ్ బాస్కెట్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయంతో పెరటి తోటలు పెంపకం అలవర్చుకోవాలన్నారు. నేటి మానవ సమాజానికి ప్రకృతి వ్యవసాయ పంటలే ఆరోగ్యకరమని ప్రతి ఒక్కరు దీనిపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఫుడ్ బాస్కెట్, కార్యాచరణ, అమలు, సామర్థ్య పెంపుపై రైతు సాధికారిక సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సునీత, మండల కోఆర్డినేటర్ రుక్మిణి లు మహిళా సంఘ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, సంఘమిత్రలు, వివో సభ్యులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమ్మె

దువ్వూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:



దువ్వూరులోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో పనిచేసే సిబ్బంది తమ డిమాండ్ల కొరకు సమ్మెను కొనసాగిస్తున్నారు. తమకు పదవి విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గత 6 రోజులుగా వీరు సమ్మెను కొనసాగిస్తున్నారు. సహకార సిబ్బంది సమ్మె చేయడంతో రుణాలు తీసుకునేవారు, చెల్లించేవారు కార్యాలయం వద్దకు వచ్చి ఎవరూ లేకపోవడంతో వెనుతిరిగి పోతున్నారు. సిబ్బంది పూర్తిగా కార్యాలయానికి రాకుండా మానేశారు. దీంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రతిభ చాటిన రాజు హైస్కూల్ విద్యార్థులు

రాజంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:





ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షల్లో ఇటీవల మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ప్రతిభ చాటిన రాజు హై స్కూల్‌కు చెందిన లు విద్యార్థులు తాజాగా సైన్స్ ఒలంపియాడ్ ప్రతిభ పరీక్షల్లో కూడా సత్తా చాటారు. సైన్స్ ఒలంపియాడ్‌లో గోల్డ్ మెడల్ ఆఫ్ డిస్టెన్సన్ 26 మంది, గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ 66 మంది సాధించారు. సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులను శుక్రవారం రాజు హై స్కూల్ లో సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, ఫస్ట్ బ్రాంచ్ హెచ్ఎం వి.మోహన్ రెడ్డి, సెకండ్ బ్రాంచ్ హెచ్ఎం గొల్ల బాలగంగాధర్, ఏఓ మల్లారెడ్డి, ఫస్ట్ బ్రాంచ్ లోయర్ సెక్షన్ ఇంచార్జ్ హబీబ్, సెకండ్ బ్రాంచ్ లోయర్ సెక్షన్ ఇంచార్జ్ గుర్రంకొండ కృష్ణవేణిలు అభినందించారు. ఈ సందర్భంగా సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్ఎం లు వి.మోహన్ రెడ్డి, బాలగంగాధర్, ఏఓ మల్లారెడ్డి మాట్లాడుతూ ఇటు ప్రతిభా పరీక్షల్లోనూ, అటు పోటీ పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్ లు, గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధిస్తుండటం గర్వకారణంగా ఉందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు రాజు హై స్కూల్ పై పెట్టుకున్న నమ్మకాని ఉపాధ్యాయులు వమ్ము చేయకుండా విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరిచేలా బోధనలు చేస్తున్నందునే విద్యార్థులు ర్యాంకులను సాధిస్తున్నారని తెలిపారు. ఒలంపియాడ్ ఫలితాల స్ఫూర్తితో మునుముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షమేరకు మంచి ఫలితాలు సాధిస్తామని వారు తెలిపారు.

## కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

మొలకలచెరువు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం అందించాలని మొలకలచెరువు ఎస్సై ప్రతాప్ కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ములకలచెరువులో ఫుట్ పేట్రోలింగ్ మరియు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రతాప్ మాట్లాడుతూ బస్టాండ్, మార్కెట్ ప్రాంతాలు, రైల్వే స్టేషన్, పాఠశాలల పరిసర ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. తద్వారా దొంగతనాలు, గొడవలు ముందుగానే పసిగట్టి అరికట్టవచ్చునన్నారు. అలాగే విజిబుల్ పోలీసింగ్ భాగంగా, ముఖ్య కూడళ్ల వద్ద, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో మరియు సున్నిత ప్రాంతాల్లో పోలీసు వాహనాలు, బ్లూ కోల్ట్ టీములు, షీ టీములు స్పష్టంగా కనిపించేలా విధులు నిర్వర్తిస్తున్నారు. దీని ద్వారా నేరాలపై నిరోధక ప్రభావం కలుగుతుండగా, ప్రజల్లో భద్రతా భావం పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ములకలచెరువు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

కలసపాడు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని అందులో భాగంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో బాగంగా శుక్రవారం చెన్నుపల్లిలో లార్వా సర్వే నిర్వ హించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమల పుట్టకుండా కుట్టకుండా ఉంటాయని కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సాయి తేజ అన్నారు. దోమలు పుట్టకుండా ఫ్రైడే డ్రై డే సక్రమంగా పాటించాలని, తొట్టెలను శుభ్రం చేసుకోవాలని తెలియ చేశారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని కాయిల్స్ గాని ఆల్ ఔట్ అయినా వాడమని తెలియజేశామన్నారు. పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉన్నచోట నీటి ని తొలగించడం అబేట్ వేయడం జరిగింది. హౌస్ టు హౌస్ లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వేలో భాగంగా తొట్టెలలో అబే టు చల్లించడం జరిగింది. జ్వరాల, చికెన్ గున్యా ఇతర కీటక జనిత వ్యాధుల మీద , స్థానికులకు అవగాహన కల్పించారు. అందరినీ కాచి చల్లార్చిన నీటిని తాగమని తెలిపారు. ఈ ఈ సందర్భంగా బాగంగా బెడ్ ఉన్న పేషెంట్‌ను సందర్శించి అంగన్వాడీ స్కూల్ ను సందర్శించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఎం ఎల్ హెచ్ పి శ్రీవాణి, అంగన్వాడీ టీచర్ నాగమణి ఆశలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వ్యవసాయ రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా 3వ శనివారం మూడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ డిఈఈ కుళాయప్ప, మఠం విద్యుత్ ఏఈఈ రవిశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. మల్లెపల్లె సబ్ స్టేషన్, బ్రహ్మంగారిమఠం సబ్ స్టేషన్, చౌదరివారిపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని వారు పేర్కొన్నారు.